క్లుప్తంగా

ఫిజియోథెరపీ మెషీన్ వితరణ


మెషీన్‌ను అందజేస్తున్న చంద్రశేఖర్

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి ఫిజియోథెరపీకి ఉపయోగించే టెన్స్, ఆల్ట్రాసౌండ్ కాంబో ఫిజియోథెరఫి మెషీన్‌ను ఆర్.చంద్రశేఖర్ మంగళవారం వైద్యాధికారి పి.దేవేంద్రరెడ్డికి అందజేశారు. ఈ సందర్భం గా దాతకు వైద్యసిబ్బంది అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు టి.శిల్ప, ఫిజియోథెరపీ వైద్యులు ఎస్.రాజేశ్వరి, వైద్య సిబ్బంది భవానీ తదితరుల పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బొత్సను కలిసిన పాస్టర్లు


బొత్స సత్యనారాయణతో ఆల్ ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ సభ్యులు

ఇచ్ఛాపురం: ఎమ్మెల్సీగా ఎన్నికై న బొత్స సత్యనారాయణను వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ పాస్టర్లు మంగళవారం గౌరవపూర్వకంగా కలిశారు. విశాఖలోని ఆయన నివాసంలో ఆల్ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ సభ్యులు పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాస్టర్లు బిమ్మ బెహర, ఆనంద్, ఏసు దాస్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం


అవగాహన కల్పిస్తున్న ఎస్సై సత్యనారాయణ

ఇచ్ఛాపురం: రోజురోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని పట్టణ ఎస్సై వి.సత్యనారాయణ అన్నారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో జరిగే మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవుపలికారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రబీన్‌కుమార్ పాఢీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి సాయం


సాయం అందజేస్తున్న సంఘం సభ్యులు

టెక్కలి రూరల్: మండలంలోని నర్సింగపల్లి గ్రామానికి చెందిన ఉర్జాన గణపతిరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. పేద కుటుంబంకావడంతో నర్సింగపల్లి సేవాసంఘం సభ్యులు గ్రామస్తుల సహాయంతో రూ.34600 సేకరించి మంగళవారం అందజేసినట్లు సంఘం నిర్వాహకులు ఎన్ని షణ్ముఖరావు, పెదరట్టి మణి తెలిపారు. కార్యక్రమంలో టి.ఆనందరావు, రట్టి సప్తగిరి, పి.రవి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు


తిర్లంగిలో టీకాలు వేస్తున్న పశు వైద్య సిబ్బంది

టెక్కలి: మండలంలోని తిర్లంగి, గూడేం గ్రామాల్లో మంగళవారం 237 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. పశువ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా సుమారు నెల రోజుల పాటు పశువులకు టీకాలను వేయనున్నట్లు పశు వైద్యాధికారి ఎం.పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది అనిల్ కుమార్, చిన్నమ్మి, వరలక్ష్మి, ధనలక్ష్మి, ప్రసాదరావు, బాబూరావు, స్థానిక నాయకులు డి.రామచంద్రరావు, డి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ వితరణ

కంచిలి: మండలంలోని బూరగాం గ్రామానికి చెందిన యువ ఆటగాళ్లకు గ్రామానికి చెందిన ఆబోతు ఢిల్లీరావు, మడ్డు తిరుపతిరావు మాస్టారు మంగళవారం క్రికెట్ కిట్ అందజేశారు.ఈ సందర్భంగా దాతలకు క్రీడాకారులు ఆబోతు శ్యామ్, గేదెల వెంకటేష్ తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

పేరుకే బస్‌స్టేషన్!

- అధ్వానంగా కంచిలి ఆర్టీసీ బస్‌స్టేషన్
- అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన వైనం
- బస్సులు రాకపోవడంతో దుస్థితి


కంచిలి ఆర్టీసీ బస్‌స్టేషన్ ముందు పార్కింగ్ చేసిన ప్రైవేటు వాహనాలు

కంచిలి: మండల కేంద్రం కంచిలిలో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఏపీఎస్ ఆర్టీసీ బస్‌స్టేషన్ అధ్వానంగా మారింది. చాలా కాలంగా ఇక్కడికి బస్సులు రాకపోవడంతో నిరాదరణకు గురయ్యింది. అప్పట్లో ఓ వ్యక్తిని నియమించి బస్సులు లోపలికి వచ్చింది లేనిదీ రికార్డులో నమోదు చేయించేవారు. తర్వాత కాలంలో ఆ ప్రక్రియ కూడా నిలిచిపోయింది. దీంతో ఈ బస్‌స్టేషన్ ప్రాంగణమంతా బిచ్చగాళ్లకు నిలయంగా మారింది. కంచిలి పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ స్థలం ఎంతో విలువైనది. అయినప్పటికీ ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడంతో చుట్టుపక్కల కొంత ఆక్రమణకు గురైంది. రెండేళ్ల కింద ఈ బస్‌స్టేషన్ ముందు భాగంలో స్థలాన్ని దుకాణాలు పెట్టుకొనేందుకు అద్దెకు ఇచ్చారు. తర్వాత పట్టించుకోవడం మానేశారు. ప్రస్తుతం ఇక్కడ బస్‌స్టేషన్ ఉన్న విషయమే కన్పించకుండా పోయింది. భవనం ముందు ఉన్న మిగిలిన ఖాళీ స్థలంలో కొందరు ప్రైవేటు వాహనాలను పార్కింగ్ చేసుకుంటున్నారు. టాయిలెట్ గదులు కూడా ఆక్రమణకు గురయ్యాయి. సమీపంలో ఉన్నవారు స్టోర్ రూమ్స్‌గా వినియోగిస్తున్నారు. చీకటిపడిన తర్వాత ఇక్కడికి మందుబాబులు చేరిపోయి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా వాడుకుంటున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.


నిరుపయోగంగా మారిన ప్రయాణికుల మరుగుదొడ్లు


స్టోర్ రూమ్స్‌గా వినియోగిస్తూ..

ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం


అవగాహన కల్పిస్తున్న ఎయిడ్స్ నియంత్ర సొసైటీ ప్రతినిధులు

సోంపేట: ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రతిఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ జిల్లా సూపర్‌వైజర్ పి.సుధాకర్ విద్యార్థులకు సూచించారు. కొర్లాం బాలకృష్ణ జూనియర్ కళాశాలలో మంగళవారం హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రాంబుడ్డి గణపతి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను విడుదల చేస్తున్న సంస్థ ప్రతినిధులు

ఇచ్ఛాపురం: హెచ్ఐవీ ఎయిడ్స్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్(యూపీహెచ్‌సీ) వైద్యులు అఖిల్ మనోహర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ యూపీహెచ్‌సీ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ సహకారంతో మంగళవారం మీకు తెలుసా-ఐఈసీ కార్యక్రమాని వైసీబీ-ట్రక్కర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఎయిడ్స్‌పై అవగాహన కల్పించే పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో వైసీబీ-ట్రక్కర్ ప్రాజెక్టు ఎడ్యుకేటర్ వై.రవికుమార్, టి.రఘునాథ్‌గౌడ్, ఎస్.దేవకి, అప్పనర్సమ్మ, తులసమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు

ఇచ్ఛాపురం రూరల్: మండలం, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల పరిధిలో 52 మంది సర్‌ప్లస్‌లో మిగులు ఉపాధ్యాయులను ఆయా పాఠశాలలకు సర్దుబాటులో చేశారు. మంగళవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో నిర్వహించిన కౌన్సెలింగ్‌లో సీనియర్ ప్రాతిపదికన ఉపాధ్యాయులు తమకు నచ్చిన పాఠశాలలను కోరుకున్నారు. మండలం, మున్సిపాలిటీలకు 62 మంది ఉపాధ్యాయులు అవసరం కాగా 52 మందిని తాత్కాలిక సర్దుబాటు ద్వారా నియమించినట్లు ఎంఈఓ కురమాన అప్పారావు తెలిపారు.


కౌన్సెలింగ్‌లో మాట్లాడుతున్న ఎంఈఓ అప్పారావు

నందిగాం: మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఆరుగురు ఉపాధ్యాయులను మంగళవారం సర్దుబాటు చేశామని ఎంఈఓ జి.నర్సింహులు తెలిపారు.

గ్రామసభలు విజయవంతం చేయాలి

సోంపేట: మండలంలో అన్ని పంచాయతీల్లో శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామసభలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ అన్నారు. ఈ మేరకు మంగళవారం సోంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వరులు, ఏపీఓ ప్రమీల, ఏఓ జి.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: ఈనెల 23న అన్ని గ్రామ పంచాయతీల్లో జరుగనున్న గ్రామ సభల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి పనులకు సంబంధించి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటరమణ

స్థానిక ఎంపీడీఓ సమావేశ మందిరంలో అన్ని శాఖల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్ జేఈ భగీరథ దొళాయి, సీనియర్ సహాయకులు రామారావు, ఉపాధి ఏపీఓ పి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాతలే ప్రాణదాతలు

ఇచ్ఛాపురం రూరల్: రక్తదాతలే ప్రాణదాతలని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను కాపాడాలని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. మంగళవారం కేశుపురంలో ఏపీ డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పిలక కృష్ణతేజా ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, సర్పంచ్‌లు గుజ్జు ఢిల్లీరావు,


చంద్రయ్యకు సర్టిఫికెట్ అందిస్తున్న నాయకులు

నీలాపు చంద్రయ్య, నాయకులు చాట్ల తులసీదాసు రెడ్డి, నీలాపు చంద్రయ్య, పిట్ట బాలరాజు, బుడత ప్రకాశరావు నాయుడు పాల్గొన్నారు.

ముత్యం మృతి తీరని లోటు

పలాస: శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాట చరిత్ర పరిశోధకుడు డాక్టరు కె.ముత్యం మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని పలువురు ప్రజా సంఘాల నాయకులు, రచయితలు, కవులు ఆవేదన వ్యక్తం చేశారు. ముత్యం హైదరాబాదులోని షేర్‌లింగంపల్లిలోని తన స్వగృహంలో మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలాస మండలం బొడ్డపాడులోని అమరవీరుల స్మారక మందిరం వద్ద సంతాప సభ నిర్వహించారు. ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పోతనపల్లి కుసుమ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ కవి నిశితాసి, ప్రజావాగ్గేయ కారుడు కుత్తుం వినోద్, సి.పి.ఐ.ఎం.ఎల్ న్యూడెమొక్రసీ జిల్లా నాయకుడు గొరకల


డాక్టర్ కె.ముత్యం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

బాలకృష్ణ, ఉత్తరాంధ్ర సామాజిక కార్యకర్త పి.అరుణ, ప్రజాకళామండలి గాయకుడు కొర్రాయి నీలకంఠం, ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాయకురాలు నాగమణి, నిరంజన్ పాణిగ్రాహి, నారాయణ, రాపాక మాధవరావు, జడ్డే అప్పయ్య తదితరులు సంతాపం తెలియజేశారు.

14న లోక్ అదాలత్


మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కాశీబుగ్గ: సెప్టెంబర్ 14న జరగబోయే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత కోరారు. ఈ మేరకు మంగళవారం పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదులు, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సూపరింటెండెంట్ కృష్ణ, న్యాయవాదులు జీఎన్ఎంఎస్ అనిల్‌రాజు, కోత రజనీకుమార్, పిండి వెంకటరావు, ప్రభాకర్, మహమ్మద్ సయ్యద్, పట్నాయక్, సీసీ నారాయణ పాల్గొన్నారు.

టెక్కలి: సెప్టెంబర్ 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు మండల పరిషత్ సమావేశం

కాశీబుగ్గ: మందస మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎంపీపీ డొక్కరి దానయ్య అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అధికారులు ప్రగతి నివేదికలతో హాజరుకావాలని కోరారు. సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, ఆహ్వానితులు విధిగా హాజరుకావాలన్నారు.

భారత్ బంద్‌కు సహకరించండి


సీఐకు వినతిపత్రం అందజేస్తున్న దళిత సంఘాల నాయకులు

టెక్కలి: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం దేశవ్యాప్తంగా చేపడుతున్న బంద్‌కు సహకరించాలని కోరుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కోరారు. ఈ మేరకు బంద్‌కు అనుమతి కోరుతూ మంగళవారం టెక్కలి సీఐ షైడయ్యకు వినతిపత్రం అందజేశారు. ఎస్సీల వర్గీకరణకు వ్యతిరేకంగా చేపడుతున్న ఈ బంద్‌కు దళిత, ప్రజా సంఘాలు, అన్ని వర్గాలు సహకరించాలని విన్నవించారు. కార్యక్రమంలో బోకర నారాయణరావు, చల్లా రామారావు, సుంకు గోపినాథ్, ఆట్ల రాహుల్, చింతాడ శ్రీను, ఎర్ర గడ్డెయ్య పాల్గొన్నారు.

అత్యవసర విభాగంలో వైద్యులను నియమించాలి

టెక్కలి: టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య విభాగంలో వైద్యులను నియమించాలని బీజేపీ మోర్చా, స్వచ్ఛభారత్ ప్రతినిధులు జె.పరమేశ్వరరావు, సీహెచ్.లింగరాజు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అత్యవసర విభాగంలో వైద్యులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

అభ్యుదయ సేవాసమితి ఔదార్యం


సాయం అందిస్తున్న సమితి ప్రతినిధులు

వజ్రపుకొత్తూరు: ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటామని కొమరల్తాడకు చెందిన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు తామాడ లక్ష్మణరావు అన్నారు. పూండి- గోవిందపురం గ్రామానికి చెందిన పుట్ట గౌతమికి బాల్యంలోనే తండ్రి చనిపోగా తల్లి లక్ష్మీ కష్టపడి పోషిస్తోంది. గౌతమికి పెళ్లి కుదరడంతో సేవా సమితి ప్రతినిధులు స్పందించి రూ.10 వేలు సాయం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు సీహెచ్, పాపారావు, నాలయ్య, గణేష్, చింత శ్రీను, పవన్‌కుమార్, రవి, నవీన్, భాస్కరరావు, మోహిని, రజిని తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు తిలక్ పరామర్శ

టెక్కలి: నందిగాం మండలం నౌగాంలో ఇటీవల జరిగిన కొట్లాటలో తీవ్రంగా గాయపడి టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ పరామర్శించారు. మంగళవారం ఆసుపత్రికి వెళ్లి బార్నాన చిన్ని కృష్ణమూర్తి, బార్నాన అన్నపూర్ణ, బార్నాన వెంకటేష్‌తో పాటు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన నెయ్యిన దామోదర్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందజేయాలని వైద్యులకు సూచించారు. ఈయనతో పాటు నందిగాం ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తి, నౌగాం సర్పంచ్ పుష్పా సత్యం, ఎంపీటీసీ బార్నాన బాల కృష్ణ తదితరులు ఉన్నారు.

అనంతరం కోటబొమ్మాళి మండలం కొత్తపేట వెళ్లి వైఎస్సార్‌సీపీ నాయకుడు దుక్క వెంకటరావు కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈయనతో పాటు కోటబొమ్మాళి జెడ్పీటీసీ దుబ్బ వెంకట్రావు, నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, దుక్క రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.


ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న తిలక్, నాయకులు

కోల్‌కతా ఘటన అమానుషం


కొవ్వొత్తుల ర్యాలీ చేపడుతున్న యూజీపురం గ్రామస్తులు



మాణిక్యపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

వజ్రపుకొత్తూరు: కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారం ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ఉద్దానం గోపినాథపురంలో మంగళవారం కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. గ్రామ పెద్దలు, యువకులు కొవ్వొత్తులు వెలిగించి శాంతి ర్యాలీ నిర్వహించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అత్యాచారాలకు పాల్పడే కీచకులకు కఠిన శిక్షలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలతో మదనాల జోగారావు, కర్ని లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

కవిటి: కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారం జరిపిన దోషులను కఠినంగా శిక్షించాలని మాణిక్యపురం గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నిరసన చేపట్టారు. మాణిక్యపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి నినాదాలు చేశారు. కార్యక్యరమంలో దేవరాజు సాహు, బృందావన్ దొలై, జయ బిసాయి, రత్నాకర్ బిసాయి, దేవరాజు, హరికృష్ణ సాహు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

పలాస: బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైస్కూలు ప్లస్ (బాలికల జూనియర కళాశాల)లో ద్వితీయ ఏడాది ఇంటర్ విద్యార్థినులు ఫస్టియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.వి.రమణరావు, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు ఆర్.బాలశంకర్, ఎ.కృష్ణారావు, జి.అప్పారావు, ఈశ్వరరావు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.


నాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఏపీ ఫార్మసిస్ట్ సంఘ ఉపాధ్యక్షుడిగా సంతోష్ సాహూ

ఇచ్ఛాపురం రూరల్: ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎం.తోటూరుకు చెందిన సంతోష్‌కుమార్ సాహూ ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం ఏపీ ఫార్మాసిస్ట్ సంక్షేమ సంఘం నుంచి ఎన్నికపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఫార్మసీ చట్టం అమలుకు, రిజిస్టర్ ఫార్మసిస్ట్‌ల హక్కులకు ప్రజల ఆరోగ్య రక్షణకు చిత్తశుద్ధితో పాటుపడతానని చెప్పారు. సంతోష్ సాహూ నియమాకం పట్ల ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, కంచిలి మండలాలకు చెందిన మెడికల్ షాపు యజమానులు హర్షం వ్యక్తం చేశారు.


సంతోష్ సాహూ

ఆకట్టుకున్న సంగీత కళాకారుల ప్రదర్శన

ఇచ్ఛాపురం: తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇచ్ఛాపురంపట్టణానికి చెందిన సంగీత కళాకారులు ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారని శ్రీవేంకటేశ్వరడాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ అధ్యక్షులు చిన్నాగురుస్వామి మంగళవారం తెలిపారు. రాఖీపౌర్ణమి పురస్కరించుకొని సోమవారం ఉదయం ప్రారంభమై అర్ధరాత్రి వరకు కొనసాగిన అఖండనామ సంకీర్తనలో చిన్నా గురుస్వామి, జయలక్ష్మి, హైమాకుమారి, గుణవతి, వెంకట్రావు, సుమలత ఆలపించగా కీబోర్డు కళాకారులు హేమంత్ బాడిత్య, తబలా కళాకారులు నిత్యానంద బాడిత్య సహకారం అందించారు.


కళాకారుల ప్రదర్శన

ఉపాధి పనులు గుర్తించాలి

ఇచ్ఛాపురం రూరల్: ఉపాధి హామీ పథకానికి సంబంధించి గ్రామ స్థాయిలో ప్రజలకు అవసరమైన పనుల్ని గుర్తించాలని ఏపీఓ పి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఉపాధి సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన వేతనదారులను గుర్తించి జాబ్ కార్డులు అందివ్వాలని సూచించారు. సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్లు బెందాళం మణికంఠ, పితంబర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏపీఓ శ్రీనివాసరావు

పాతూరికి నివాళులు

టెక్కలి: గ్రంథాలయ ఉద్యమకారుడు పాతూరి నాగభూషణం జయంతి సందర్భంగా మంగళవారం టెక్కలి శాఖా గ్రంథాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. గ్రంథాలయాధికారి బి.రూపావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు పాఠకులు పాల్గొన్నారు.


నాగభూషణం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయాలి

ఇచ్ఛాపురం రూరల్: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రాజెక్ట్ పనులు చేయించాలని కొళిగాం కాంప్లెక్స్ చైర్మన్ నరేంద్రనాథ్ పట్నాయక్ అన్నారు. మంగళవారం బొడ్డబడ ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని సూచించారు. తరగతి గదుల్లో విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు.

గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు చెల్లించాలి

టెక్కలి: మండలంలో పలు గ్రామాల్లో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయ కుడు ఎస్.షణ్ముఖరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బొరిగిపేట, శ్యామసుందరాపురం, మేఘవరం, బొప్పాయిపురం గ్రామాల పరిధిలో సిబ్బందికి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com